

కొడిమ్యాల: గుంటుక అంజికి కండువా కప్పుతున్న రాజనర్సింగరావు



కొడిమ్యాల: రామకిష్టాపూర్‌లో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ స్వర్ణలత

# జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

- ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించిన నాయకులు, కార్యకర్తలు



కొడిమ్యాల: తిప్పాయిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో నాయకులు

కొడిమ్యాల, నవంబర్ 23: రామకిష్టాపూర్ గ్రామంలో గురువారం ఎంపీపీ మేన్నేని స్వర్ణలత, సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు గుంటి తిరుపతి, నేరెళ్ల మహేశ్, పద్మాకర్‌రెడ్డి, లింగంపల్లి నరేందర్, అశోక్, తదితరులున్నారు. నాచుపల్లి గ్రామానికి చెందిన బీజేవైఎం మండల కార్యదర్శి గుంటుక అంజి బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు రొడ్డ శరత్, అంబటి తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి, నవంబర్ 23: చొప్పదండి పట్టణంతో పాటు మండలంలోని మంగళపల్లి, రేవెళ్లి, కొలిమికుంట గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి సుంకె రవిశంకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, వెల్మ నాగిరెడ్డి, కొత్తూరి లింగమ్మ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు బందారపు అజయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగు స్వామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ చీకట్ల రాజేశ్వరి-లచ్చయ్య నాయకులు గాండ్ల లక్ష్మణ్, కొత్తూరి రాజేందర్, ఏనుగు మల్లారెడ్డి, సుధాకర్ రెడ్డి, జగన్‌రెడ్డి పాల్గొన్నారు.

గంగాధర, నవంబర్ 23: మండలంలోని మధురానగర్, తాడిజెర్రి, వెంకటాయపల్లి, లక్ష్మీదేవిపల్లి, సర్వారెడ్డిపల్లి, హిమ్మత్‌నగర్, గోపాల్‌రావుపల్లి, మల్లాపూర్, కోట్ల నర్సింహులపల్లి, ర్యాలపల్లి, ఉప్పరమల్యాల, వెంకంపల్లి, కొండన్నపల్లి, కాచిరెడ్డిపల్లి, గట్టుభూత్కూర్, హిమ్మత్‌నగర్, కురిక్యాల, గర్శకుర్తి, కాసారం, నాగిరెడ్డిపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించి, ఓటు అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేసి సుంకె రవిశంకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, సర్పంచులు వేముల లావణ్య-అంజి, రామిడి కనకమ్మ, తాళ్ల విజయలక్ష్మి-రవి, చిలుముల మంజుల -రమేశ్, రాసూరి మల్లేశం, బొల్లాడి మంజుల-శ్రీనివాస్‌రెడ్డి, ముక్కెర మల్లేశం, జోగు లక్ష్మీరాజం, కంకణాల విజేందర్‌రెడ్డి, వేముల దామోదర్, అలువాల నాగలక్ష్మి-తిరుపతి, పంజాల లక్ష్మి, ఎంపీటీసీలు అట్ల రాజిరెడ్డి, ముద్దం జమున నగేశ్, తడిగొప్పుల రజిత-రమేశ్, ఉపసర్పంచులు వేముల శ్రీధర్, వాసాల కవిత-గంగాధర్, నిమ్మనవేణి ప్రభాకర్, రేగుల తిరుపతి, నాయకులు రామిడి సురేందర్, బండారి శ్రీనివాస్, మామిడిపెల్లి అఖిల్, గంగాధర సంపత్, ఇరుగురాల రవి, గంగాధర మోహన్, తూము తిరుపతి, గంగాధర వేణు. గంగాధర శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ సతీమణి మాధవి, ఎమ్మెల్యే సుంకె సతీమణి దీవెన

## బీఆర్ఎస్‌తోనే పేదల కుటుంబాల్లో వెలుగులు

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి
- నర్సింగాపూర్‌లో ఎమ్మెల్యే సతీమణి సుంకె దీవెనతో కలిసి ఇంటింటా ప్రచారం
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు భారీ మెజార్టీ అందించాలని పిలుపు

బోయినపల్లి, నవంబర్ 23: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పేదల కుటుంబాల్లో వెలుగులు నిండాయని, స్వరాష్ట్రంలో అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ సతీమణి డా మాధవి పేర్కొన్నారు. చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా గురువారం నర్సింగాపూర్‌లో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సతీమణి సుంకె దీవెనతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ సతీమణి డా మాధవి మాట్లాడుతూ, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రం ఇప్పుడు సుభిక్షంగా ఉన్నదని, మళ్లీ కాంగ్రెస్‌కు అప్పగిస్తే రాబందుల చేతికి వెళ్లినట్లే అవుతుందని తెలిపారు. ప్రజలందరూ ఆలోచించి కారు గుర్తుకే ఓటేయాలని కోరారు. ఎమ్మెల్యే సతీమణి దీవెన మాట్లాడుతూ, స్థానికుడైన తన భర్త రవిశంకర్ పేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఉమాకొండయ్య, సర్పంచ్ జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు, మాజీ ఎంపీపీ భాగ్యలత, నాయకులు జోగినపల్లి అజిత్‌రావు, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలి

**తెలంగాణ రాష్ట్ర చిత్రపరిశ్రమ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కుర్మాచలం అనిల్**



సమావేశంలో మాట్లాడుతున్న కుర్మాచలం అనిల్

జగిత్యాల కలెక్టరేట్/ధర్మపురి, నవంబర్ 23: తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించుకోవాలని తెలంగాణ రాష్ట్ర చిత్రపరిశ్రమ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కుర్మాచలం అనిల్ అన్నారు. జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌కు మద్దతుగా జగిత్యాల పట్టణం మోతె రోడ్డులోని పార్టీ కార్యాలయం, ధర్మపురి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం అయిన తర్వాత ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో గణనీయమైన అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణలో మరింత అభివృద్ధి కొనసాగాలంటే కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి, జగిత్యాల ఎమ్మెల్యేగా సంజయ్‌కుమార్‌ను మరోసారి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేదిలేదు, సచ్చేదిలేదని, కాంగ్రెస్ హామీలు అమలు కావాలంటే నాలుగు సంవత్సరాల బడ్జెట్ అయినా సరిపోదని, ఈ విషయం వారికి కూడా తెలుసని, ఎలాగూ అధికారంలోకి వచ్చేదిలేదనే ఉద్దేశంతో ఇష్టారీతిన హామీలు, గ్యారంటీలు ఇస్తుందన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు రాష్ట్ర ప్రజలకు ఏం కావాలో తెలియదని, వారి ఆలోచనలన్నీ ఎప్పుడూ ఓట్లు, సీట్ల గురించేనన్నారు. ఈ సందర్భంగా ఎన్నారై బహ్రెయిన్ శాఖ అధ్యక్షుడు రాధారపు సతీశ్‌కుమార్ మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న బీజేపీ ఎన్నారైల వ్యతిరేక ప్రభుత్వమన్నారు. తక్కువ వేతనాలకు తమ దేశ పౌరులను విదేశాలకు పంపిస్తామని గల్ఫ్, ఇతర విదేశీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుందని, దీంతో మన ప్రాంతానికి చెందిన కార్మికులకు విదేశాల్లో చాలా తక్కువ వేతనాలు పొందుతున్నారన్నారు. వీలైనంత ఎక్కువ వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వ విధానాలు ఉండాల్సిన నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ సర్కారు తీరు వల్ల గల్ఫ్ కార్మికులు, ఇతర దేశాల్లో ఉన్న భారతీయులు అతి తక్కువ వేతనాలు పొందుతున్నారన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ ఎన్నారై యూకే ప్రధాన కార్యదర్శి రత్నాకర్ కడుదుల, ఎన్నారైలు గొట్టెకుమక్కల సతీశ్‌రెడ్డి, సుభాష్, ఖతార్ శాఖ నుండి మ్యాక మారుతి, తేజ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. ధర్మపురిలో గొట్టెముక్కల సతీశ్‌రెడ్డి, మధు యాదవ్, శానబోయిన రాజ్‌కుమార్, ముదిరాజ్ సుభాష్, ఖతర్‌శాఖ సభ్యులు మ్యాక తిరుపతి, తేజ, నర్సయ్య ఉన్నారు

# విషం చిమ్ముతున్న కాంగ్రెస్, బీజేపీ

**ఓయూ, శాతావాహన విశ్వవిద్యాలయాల విద్యార్థి జేఏసీ నాయకులు**



మాట్లాడుతున్న ఓయూ, శాతావాహన యునివర్సిటీ జేఏసీ, టీఆర్ఎస్వీ నాయకులు

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 23: రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్, బీజేపీలు విష ప్రచారాలు చేస్తున్నారని ఓయూ, శాతావాహన విశ్వవిద్యాలయాల విద్యార్థి జేఏసీ నాయకులు భాస్కర్, చైతన్య అన్నారు. జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు మద్దతుగా పట్టణంలోని మోతె రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో ఓయూ, ఎస్‌యూ జేఏసీ, టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 1.60 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, 47 వేల పోలీసు ఉద్యోగాలు, టీఎస్‌పీఎస్సీ ద్వారా 35 వేలు, గురుకుల విద్యాసంస్థల్లో 3600 ఉద్యోగాలు, ఇతర రిక్రూట్‌మెంట్ల ద్వారా 41 వేల ఉద్యోగాలను ఇది వరకే భర్తీ చేసిందని వెల్లడించారు. మరో 55వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసి రిక్రూట్‌మెంట్ ప్రక్రియ సాగుతుండగా, ఎన్నికల కోడ్ రావడంతో నియామక ప్రక్రియ నిలిచిపోయిందని, ప్రభుత్వం వచ్చిన వెంటనే నియామక ప్రక్రియను భర్తీ చేస్తామన్నా రు. విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి, వ్యవసాయం, శాస్త్ర సాంకేతిక రంగాల్లో తెలంగాణ ప్రభుత్వ హ యాంలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. విద్య, వైద్యంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవడంతో విద్య, వైద్య రంగాల్లో రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో రాబోయే రోజుల్లో తీసుకోవాల్సిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ యువత, విద్యావంతులు, విద్యార్థులతో సమావేశమవ్వడంతో కాంగ్రెస్, బీజేపీలు ప్రభుత్వంపై, మంత్రి కేటీఆర్‌పై విషం చిమ్ముతున్నాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు విద్య, ఉద్యోగ, వైద్య రంగాలపై మాట్లాడే అర్హత లేదని, ఈ రంగాలను కాంగ్రెస్, బీజేపీలు భ్రష్టుపట్టించాయన్నారు. చేసింది చెప్పుకోవడం, జాబ్ క్యాలండర్ ప్రకటిస్తామని కేటీఆర్ చెప్పడంతో కాంగ్రెస్, బీజేపీలు జీర్ణించుకోలేకపోతున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఏ ఒక్క ఉద్యమ నాయకుడినైనా గుర్తించారా.. ఏ ఒక్క ఉద్యమకారుడికైనా ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లిచ్చారా.. అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ఊహించని అభివృద్ధి చెందిందని, మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముందుకు సాగుతాయని చెప్పారు. కారు గుర్తుకు ఓటు వేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జగిత్యాల పట్టణాధ్యక్షుడు ఆరిఫ్, జేఏసీ నాయకులు రాజశేఖర్, అశోక్, దొంగరి ప్రణయ్‌కుమార్, కొల్లూరి సంతోష్, కాయితి శివ, రాకం అమర్, పెండెం సుమన్‌తేజ, శ్రీకాంత్, వెంకటసాయి, రాజనరేందర్, నకుమ్మల నరేశ్, కొల్లూరి రవి పాల్గొన్నారు.